ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.9 | కనిష్ఠం 17.5
నిర్మల్ జిల్లా వార్తలు
8
సోమవారం 23 డిసెంబరు 2024



జిల్లాలో తగ్గిన చలి తీవ్రత

• 15 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతల నమోదు

నిర్మల్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెండు మూడు రోజులుగా చలి తీవ్రత తగ్గింది. ఈనెల 18న జిల్లాలోని మామడ మండలంలో అత్యల్పంగా 7.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆ తర్వాత జిల్లాలో చలి తీవ్రత తగ్గింది. ఆదివారం నిర్మల్ జిల్లాలోని కుభీర్ మండలంలో 15 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదైంది. గత రెండు మూడురోజులుగా చలి తీవ్రత కాస్త తగ్గుముఖం పట్టడంతో ప్రజలకు ఉపశమనం కలుగుతోంది.

చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి

• బొరుగుల మహేష్, రైతు, ధని



స్వర్ణ ప్రాజెక్టు ఆయకట్టు కింద యాసంగిలో చివరి ఆయకట్టు వరకు సాగు నీరును అందించాలని, గత సంవత్సరం యాసంగిలో ధని సమీపంలో ఉన్నటువంటి పంట పొలాలకు సాగు నీరు అందక పంట సాగుకోసం పెట్టినటువంటి పెట్టుబడి రాలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతులను దృష్టిలో ఉంచుకొని చివరి ఆయకట్టు పంట పొలాలకు సాగు నీరును అందించాలని కోరుతున్నారు.



• గడ్డెన్న వాగు ప్రాజెక్టు



• కడెం ప్రాజెక్టు



వ్యవసాయ భూములకు సాగునీరు అందించే సరస్వతి కాలువ ఇదే..

కడెం ఆయకట్టుకు నీరివ్వాలి

• నంది రామయ్య, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్



కడెం ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయాలి. నీటి విడుదల ఎప్పుడు చేస్తారన్నది రైతాంగానికి స్పష్టత ఇవ్వాలి. గతంలో ప్రాజెక్టు మరమ్మతులు లేక పంటలు కోల్పోయిన రైతాంగం ప్రస్తుతం రెండో పంటపై భారీగా ఆశలు పెట్టుకుంది. వెంటనే కడెం ప్రాజెక్టు కింద రెండో పంటను సాగు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలి. కడెం ప్రాజెక్టులో సరిపడా నీరు లేకపోతే ఎస్సారెస్పీ నుండి విడుదల చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

రబీ సాగునీటికి.. సన్నాహాలు!

• కాలువలు నీటి విడుదలకు రంగం సిద్ధం • రైతుల డిమాండ్‌కు అనుగుణంగా నీటి కేటాయింపులు

• ప్రాజెక్టుల నీటి మట్టాలపై విశ్లేషణలు

నిర్మల్, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): రబీ పంటలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించే దిశగా సంబంధిత యంత్రాంగం కసరత్తు చేస్తోంది. నిర్మల్ జిల్లాలోని ప్రధాన పంటలకు సాగునీరు అందించే ప్రాజెక్టుల పరిధిలో గల కాలువల నుంచి నీటి విడుదల కోసం అధికార యంత్రాంగం కసరత్తు మొదలుపెట్టింది. ఇప్పటికే సాగు పనులు మొదలుకావడంతో రైతులు నీటి కోసం డిమాండ్ చేస్తున్నారు. పలుచోట్ల కాలువల ద్వారా నీరు అందించాలంటూ రైతులు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవిస్తున్నారు. దీంతో అధికారులు ఆయా ప్రాజెక్ట్‌ల్లోని నీటి మట్టాలపై విశ్లేషణ జరుపుతూ రాబోయే వేసవి వరకు సాగునీటి కోసం నీటి నిల్వలపై దృష్టి సారిస్తూనే పంటలకు దశల వారిగా నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు. అయితే జిల్లాలో ఎస్సారెస్పీ పరిధిలోని సరస్వతీ కాలువకు అలాగే గడ్డెన్న వాగు, స్వర్ణ, కడెం ప్రాజెక్ట్‌ల పరిధిలో సాగునీటిని విడుదల చేసేందుకు నిర్ణయించారు. అవసరమైతే వారబందీ పద్ధతిలో అయినా నీటిని విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలని లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. ఎస్సారెస్పీ నుంచి ఈనెల 5న పంటల కు నీరు విడుదలచేయాలని అధికారులు యోచిస్తున్నారు. ప్రస్తుత నీటి మట్టాలతోపాటు రాబోయే వేసవి వరకు ఏ మేరకు నీటి నిల్వలు ఉంటాయోననే అంచనాలు రూపొందించి దానికి అనుగుణంగా నీటి విడుదలపై నిర్ణయాన్ని తీసుకోనున్నారు. అలాగే గడ్డెన్నవాగు ప్రాజెక్టు కింద స్వర్ణ, కడెం ప్రాజెక్టుల డెడ్‌స్టోరేజీలను పరిగణలోకి తీసుకొని ఆ ప్రాజెక్టుల కాలువలకు రబీ పంటల కోసం అవసరమైన మేరకు నీరును విడుదల చేసి పంటలను ఆదుకోవాలని సమాయత్తమవుతున్నారు. ప్రస్తుత రబీ సీజన్‌లో వరి, మొక్కజొన్నపంటల సాగు జిల్లావ్యాప్తంగా సాగుతోంది. వీటితోపాటు ఆరుతడి పంటల సాగు కూడా చేపడుతున్నారు. అయితే ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల కోసం సంబంధిత ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులతో చర్చించి చర్యలు చేపట్టాలంటూ కూడా కోరుతున్నారు. రోజురోజుకు సాగునీటి డిమాండ్ పెరుగుతున్న కారణంగా అధికారులు ముందస్తుచర్యలు చేపట్టడంలో నిమగ్నమవుతున్నారు.

సరస్వతీ నీటి కోసం..

ఎస్సారెస్పీ పరిధిలోని సరస్వతీ కాలువ ఆయకట్టుకు రబీ కోసం పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నెల 25న 800 క్యూసెక్కుల చొప్పున సరస్వతీ కాలువకు నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులు నిర్ణయించారు. సరస్వతీ కాలువ కింద 32వేలకు పైగా ఎకరాల పంట సాగు అవుతోంది. అలాగే ఇదే కాలువ ద్వారా కడెం డిస్ట్రిబ్యూటరీలకు కూడా నీరు అందించాల్సి ఉంది. దీంతో పాటు ఎస్సారెస్పీ నుంచే సదర్‌మాట్ బ్యారేజీకి సైతం సాగునీరును అందిస్తుంటారు. రోజురోజుకు సాగునీటి డిమాండ్ పెరుగుతున్న కారణంగా ఎస్సారెస్పీ నుంచి నీటి విడుదల విషయమై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు జరిపి ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. సరస్వతీ కాలువ కింద ఎక్కువ మొత్తంలో వరితోపాటు మొక్కజొన్న, పసుపు, తదితర పంటలు సాగవుతున్నాయి.

కడెం పరిస్థితి దయనీయం

ఈసారి కడెం ప్రాజెక్టు నీటి పరిస్థితి దయనీయంగా ఉందంటున్నారు. గత రెండేళ్ల నుంచి ప్రాజెక్టులో నీటి మట్టాల్లో హెచ్చు తగ్గులున్న కారణంగా రబీ సీజన్‌కు నీటిని అందించలేకపోయారు. ఈసారి కూడా రబీ పంటలకు సాగునీరు అందించడం కష్టమేనంటున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 6.30 టీఎంసీల నీటి మట్టం ఉన్నట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. అయితే 3 టీఎంసీల నీటిని డెడ్‌స్టోరేజీ పరిధిలో ఉంచాల్సి ఉంటుంది. ఇది పోనూ మరో 3 టీఎంసీల నీటిని మాత్రమే వినియోగించుకునే వీలు ఉంటుంది. ఒకటి రెండు రోజుల్లో ఆయకట్టుదారులతో అధికారులు సమావేశం నిర్వహించి నీటివిడుదల విషయంలో నిర్ణయం తీసుకోనున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి లెక్కల ప్రకారం కేవలం 15వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

గడ్డెన్న, స్వర్ణ ఆయకట్టులకు నీరు

జిల్లాలోని గడ్డెన్నవాగు, స్వర్ణ ప్రాజెక్టుల కింది ఆయకట్టుకు కూడా రబీ పంటలకు సాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టు కింది ఆయకట్టుకు గత పది రోజుల నుంచి 6వేల పంటల ఎకరాల కోసం రోజుకు 80 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అలాగే స్వర్ణ ప్రాజెక్టు కింద ఆయకట్టుకు కూడా ఆదివారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నీటిని విడుదల చేశారు. మొత్తం ఈ ప్రాజెక్టు కింద 8వేల ఎకరాలకు యాసంగి పంటలకు అవసరమయ్యే నీటిని అందించాలని అధికారులు నిర్ణయించారు. స్వర్ణ ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 1183 అడుగులు కాగా ప్రస్తుతం 1182 అడుగుల నీరు ఉంది. స్వర్ణ, జెవులి, మలక్ చించోలి, యాకర్‌పెల్లి, బోరిగాం, ధని గ్రామాల రైతులు యాసంగి పంటలను సాగు చేసుకుంటే వారికి స్వర్ణ నీరు అందుబాటులో ఉంటుందంటూ అధికారులు స్పష్టం చేస్తున్నారు.



రోడ్డుపై కూర్చుని భోజనాలు చేస్తున్న ఉద్యోగులు

సమగ్ర శిక్షా ఉద్యోగుల వంటావార్పు

నిర్మల్‌రూరల్, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): తమ న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారం కోసం విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్రశిక్షా ఉద్యోగులు గత 13 రోజులుగా సమ్మె చేపడుతున్నారు. ఇందులో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆదివారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట రోడ్డుపై వంటావార్పు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భూసారపు గంగాధర్, క్రాంతికుమార్, రవి, సోమేశ్వర్, ప్రియాంక, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై వంట చేస్తున్న ఉద్యోగులు

అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

నిర్మల్‌రూరల్, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ (తెలంగాణ) ఆధ్వర్యంలో శబరిమల సన్నిధానంలో గల తులాపల్లి గ్రామంలో వైకుంఠపురం శ్రీకృష్ణ ఆలయంలో 2025 జనవరి 12, 13, 14 తేదీల్లో ట్రస్ట్ తరఫున అన్నదానం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు జ్యోతిర్మయి తెలిపారు. ఈ సందర్భంగా శబరిమల ఎమ్మెల్యే ప్రమోద్ నారాయణను మర్యాదపూర్వకంగా కలిసి అన్నదానకార్యక్రమాన్ని ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నిరకాల సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి సాధం ఆనంద్, ప్రచార కార్యదర్శి మండాజి మారుతి, తదితరులు పాల్గొన్నారు.

ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలి

• బీజేఎల్పీ నేత ఏలేటి



స్వర్ణ ప్రాజెక్టు కాలువ ద్వారా సాగు నీరును విడుదల చేస్తున్న దృశ్యం



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

సారంగాపూర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): స్వర్ణ ప్రాజెక్టు ఆయకట్టు భూములన్నింటికీ సాగునీరు అందించాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలో గల స్వర్ణ ప్రాజెక్టు కాలువ ద్వారా సాగు నీటిని విడుదల చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలువల మరమ్మతులు చేయించి యాసంగిలో వేసే పంటలకు సాగునీరును అందించాలని, రైతులకు నష్టం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత ప్రాజెక్టు అధికారులదేనని చెప్పారు. సాగునీటి విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని సాగు నీరును అందేలా కృషిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, రావుల రాంనాథ్, కరిపె విలాస్, రాజేశ్వర్, సాహెబ్‌రావు, చంద్రప్రకాష్‌గౌడ్, బడి పోతన్న, ముత్యంరెడ్డి, భూమారెడ్డిల తోపాటు అధికారులు, రైతులు ఉన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

నర్సాపూర్(జి), డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి కల్యాణం (దేవుని చెరువు జాతర)లో ఆదివారం బీజేఎల్పీనేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు నిమ్మ రాములు, దత్తురాం, నరేందర్, సాయికృష్ణ, బక్కన్నలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మె రాజు, తక్కల రమణారెడ్డి, బర్కుంట లక్ష్మణ్, సవీన్, గంగారాం, సాయన్న, సుధాకర్, నూక హన్మాండ్లు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

కుక్కల దాడిలో బాలుడికి తీవ్రగాయాలు

• పరిస్థితి విషమం.. నిజామాబాద్ జిల్లాసుపత్రికి తరలింపు



కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డ అబ్దుల్ అమీర్

భైంసా, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దేగాం- వాలేగామ్ రోడ్డుమార్గంలోని ఇటుకబట్టీ వద్ద ఆదివారం ఓ మూడేళ్ల బాలుడిపై కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటనలో ముథోల్ మండలంలోని తరోడా గ్రామానికి చెందిన అబ్దుల్ అమీర్ (3) తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా మారింది. తరోడా గ్రామానికి చెందిన అబ్దుల్ గఫర్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఇటుకబట్టీలో పనిచేస్తున్నాడు. ఉదయం కుటుంబ సభ్యులు ఇటుకలతయారీ పనిలో నిమగ్నం కాగా అబ్దుల్ అమీర్ షెడ్ ముందరి భాగంలో ఆడుకుంటున్నాడు. ఈ సమయంలో కుక్కలు బాలుడిపై దాడికి పాల్పడటంతో ముఖంతో పాటు ఇతర శరీర భాగాలకు తీవ్రగాయలయ్యి అధికంగా రక్తస్రావం జరిగింది. దీంతో కుటుంబ సభ్యులు ముందుగా 108 అంబులెన్స్‌లో బాలుడిని ఇక్కడి ఏరియా ఆసుపత్రికి తరలించుక వచ్చారు. అయితే బాలుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటాన్ని గుర్తించిన స్థానిక వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి తదుపరి మెరుగైన వైద్య సేవల కోసం గాను అదే 108 అంబులెన్స్‌లో నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.

'రైతు సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి'

ఖానాపూర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): తిమ్మాపూర్ (ఖానాపూర్) మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం నిర్వహించనున్న ఉత్తమ రైతులకు సన్మానం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు కడకుంట్ల రవీందర్ కోరారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఉత్తమ రైతులకు సన్మానం చేయాలని తమ సంఘం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఉత్తమ రైతులను ఇదివరకే గుర్తించామని వారికి పట్టణంలోని రైతు నాగలి విగ్రహం వద్ద ఘనంగా సన్మానం చేస్తామన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న ఈ రైతు సన్మాన కార్యక్రమానికి మండలంలోని మున్నూరు సంఘం పెద్ద మనుషులు, సంఘ సభ్యులు, రైతులు, ప్రజలు సకాలంలో హాజరుకావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.



లబ్ధిదారుకు చెక్కును అందజేస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

దస్తురాబాద్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అకొండపేట్, మున్యాల్, గొడిసిర్యాల్, రేవోజిపేట్, బుట్టాపూర్ గ్రామాల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఆదివారం లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దుర్గం మల్లేష్, యూత్ అధ్యక్షుడు గుండా నరేష్, నాయకులు రమేష్ రావు, రంజిత్, రాజన్న, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహిస్తున్న మహిళ భక్తులు

సామూహిక కుంకుమార్చన పూజలు

బాసర, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో నూతనంగా పునర్‌నిర్మించిన పాపహరేశ్వర ఆలయంలో పూజలు కొనసాగుతున్నాయి. శనివారం నూతన దేవతామూర్తుల ప్రతిష్ఠాపన జరిగితే రెండోరోజు కూడా వివిధ పూజలు నిర్వహించారు. సామూహిక కుంకుమార్చన పూజల్లో స్థానిక మహిళా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. హాజరైన భక్తులకు అన్న దానం ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల సందడి నెలకొంది. దినమంతా పండితులు వివిధ పూజలను నిర్వహించారు.

సదా మీ సేవలో...
పత్రిక సరఫరాలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నా
మరియు కొత్త కాపీ బుక్ చేసుకోవడానికైనా
ఈ దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు..
నిర్మల్ - 99854 03060
భైంసా - 81258 56776
అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11454
బ్రాంచ్ మేనేజర్ సెల్: 99854 11451

పట్టణంలో ముమ్మర తనిఖీలు

• మత్తు పదార్థాలను గుర్తించేందుకు జాగిలాలతో పోలీసుల గాలింపు

నిర్మల్ రూరల్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో గల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయం వద్ద, బంగల్‌పేట్ పరిసరాల్లో పోలీస్ జాగిలాలతో జిల్లా ఎస్పీ డా.జి.జానకీ షర్మిల ఐపీఎస్ ఆదేశాలతో డీఎస్పీ గంగారెడ్డి నేతృత్వంలో నిర్మల్ రూరల్ ఇన్‌స్పెక్టర్ టీం, యాంటీ నార్కొటిక్స్ డ్రగ్స్ డాగ్ టీం మత్తు పదార్థాలకు సంబంధించిన వాటి కోసం విస్తృత తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలన్న సంకల్పంతో జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని, జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమరవాణాపై స్పెషల్ డ్రైవ్‌లు, యాంటి నార్కోటిక్ డ్రగ్స్ డాగ్ టీంతో మత్తు పదార్థాలకు సంబంధించిన వాటి కోసం తనిఖీలు చేపడుతూ మాదక ద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నట్లు తెలిపారు. గంజాయి, డ్రగ్స్ సేవించే, రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గతంలో ఈ కేసులలో నిందితులుగా ఉన్న వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్‌తో పాటు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు విక్రయించిన, సాగు చేసిన, సేవించిన, రవాణా చేసిన వారి సమాచారం తెలపాలన్నారు. తనిఖీల్లో ఎస్సై సాయికుమార్, యాంటీనార్కొటిక్ డాగ్‌టీం మహిపాల్, సాయన్న, సాయేందర్, కిరణ్, రెహమాన్, ప్రణీత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







• పట్టణ కేంద్రంలో జాగిలాలతో మత్తు పదార్థాలను గుర్తించేందుకు తనిఖీ చేపడుతున్న పోలీసులు



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు కాంబ్లే ప్రజ్ఞశీల్

బీజేపీలో ఉన్న దళిత నేతలు రాజీనామా చేయాలి : దళిత జేఏసీ

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ ఉన్న దళిత నాయకులందరు రాజీనామా చేసి బయటకు రావాలని దళిత జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కాంబ్లే ప్రజ్ఞశీల్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆదిలాబాద్ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడారు. అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గాయక్వాడ, మాత రమాబాయి మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు శోభ, తుల్లాపురే, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

'అర్హులైన వారికి అన్యాయం'

ఉట్నూర్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ డివిజన్‌లోని విద్యుత్ అధికారులు నిబంధనలకు నీళ్లు వదిలి అర్హులైన వారికి పనులు ఇవ్వకుండా బినామీ కాంట్రాక్టర్లతో పనులు చేయిస్తున్నారని సృజన ఎస్సీ లేబర్ కాంట్రాక్ట్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు దుర్గం రాజేశ్వర్ ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1 ఏప్రిల్ 2023న సృజన సొసైటీపైన రూ.20లక్షల పనులు ఎస్సీ రిజర్వేషన్ పేరుతో ఓపెన్ కోటాలో అగ్రిమెంట్ చేయడం జరిగిందని తెలిపారు. రెండవ సారి కూడా 26 ఏప్రిల్ 2024న మరో రూ.20లక్షల పనులు కూడా అగ్రిమెంట్ ఇచ్చారని.. పూర్తి రూ.40లక్షల పనులు అగ్రిమెంట్ ఇచ్చినా కూడా సదరు డివిజనల్ ఇంజనీర్‌తో పాటు ఉట్నూర్ ఇంద్రవెల్లి మండలాల ఇంజనీర్లు సైతం తమకు పనులు చూయించకుండానే బినామి కాంట్రాక్టర్‌తో చేయిస్తున్నారని, సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎన్‌పీడీసీఎల్ సీఎండీకి ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై డివిజనల్ ఇంజినీర్ సుభాష్‌ను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదులు రాలేదని, ఏ విషయం కూడా తన దృష్టికి రాలేదని సుభాష్ తెలిపారు.

కిన్నరపల్లిలో కంది పంట దగ్ధం

● రూ.2 లక్షల పంట నష్టం ● ఆదుకోవాలంటూ రైతు వేడుకోలు

బజార్‌హత్నూర్, డిసెంబర్(ఆంధ్రజ్యోతి)22: మండలం పరిధిలోని కిన్నరపల్లి గ్రామంలో తొంటి సునీల్‌కు చెందిన తొగరి పంట దగ్ధమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రైతు వివరాల ప్రకారం.. తనకున్న ఐదు ఎకరాలలో తొగరి పంటను సాగు చేశానని, పంట కోతకు రావడంతో కూలీలతో పంట మొత్తం కోసి ఒకదగ్గర జమ చేశానని తెలిపారు. మరుసటి రోజు వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి చూడగా పూర్తిగా కాలి బూడిదయ్యి ఉందని రైతు వాపోయాడు. రూ.2 లక్షల నష్టం వాటిల్లిందని, పెట్టుబడుల కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలని, ప్రభుత్వం ఆదుకోవాలని బోరుమన్నాడు. కాగా ఈ విషయం తెలుసు కున్న రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న వ్యవసాయ క్షేత్రం లో పంట కాలిపోయిన ప్రదేశానికి వెళ్లి పరిశీలిచాడు. ఆయన మాట్లాడుతూ దాదాపు 15 నుంచి 20 క్వింటాల్ల వరకు పంట నష్టం జరిగిందని, రెవెన్యూ శాఖ తరపున నష్ట పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు.



వ్యవసాయ క్షేత్రంలో దగ్ధమైన కంది పంటను పరిశీలిస్తున్న బొర్రన్న

అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలి

● ఆదిలాబాద్‌లో షా వ్యాఖ్యలకు నిరసనగా ర్యాలీ ● నినాదాలతో మార్మోగిన పుర వీధులు ● అంబేద్కర్ చౌక్‌లో దిష్టిబొమ్మ దహనం



ఆదిలాబాద్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు



సుంకిడిలో మాల సంక్షేమ సంఘం నాయకులు..



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత బాబా సభ అంబేద్కర్ పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆత్మగౌరవ ఉమ్మడి ఉద్యమ కార్యాచరణ కమిటీ నాయకులు అగ్గిమల్ల గణేష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అమిత్‌షా, మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంబేద్కర్ భారత రాజ్యాంగ విలువలతో ఈ దేశం ఏర్పడిందని, అంబేద్కర్ నవమాలించేలా మాట్లాడిన ఈ దేశ ప్రజలకు అంబేద్కర్‌కు చెప్పాలని ఆయన పాదాలు కడగాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ వల్లే ఈ దేశంలో ఎన్ని కోట్లాది మంది అనగారిన జీవితాల్లో విముక్తి జరిగిందని అంబేద్కర్ వల్లే ఈ దేశంలో ప్రజాస్వామ్యం బతికి ఉందని పేర్కొన్నారు. ఈ దేశంలో వాళ్ల చాయ్ వాల కూడా ప్రధాన మంత్రి అయిందంటే అంబేద్కర్ భిక్ష మాత్రమేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో గోడం గణేష్, నజీర్ అహ్మద్, సాజిదొద్దీన్, మౌలానా అస్లాం, షేక్ సిరాజ్, ఖలీల్ అహ్మద్, దాండుగే సందీప్, నిమ్మల ప్రశాంత్, దయాకర్, రత్నపురం రమేష్, అర్బత్ ఖాన్, సంతోష్, నాక్షిన్, వెంకీ మనోజ్, సామల ప్రశాంత్, తదతరులు పాల్గొన్నారు.

● సుంకిడిలో క్షీరాభిషేకం

తలమడుగు(ఆంధ్రజ్యోతి): మాల సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో సుంకిడి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు క్రాంతి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంట్‌లో కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేయడం చేశారు. అనంతరం సంఘము ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. అమిషాను వెంటనే మంత్రి పదవి నుండి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గూకుంటి క్రాంతి కుమార్, భూత దేవన్న, నేతల గంగన్న, నారాయణ, రాకేష్, భూమాన్న, మగిడి ప్రకాష్, గజానన్, ఆడేలు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



హస్నాపూర్‌లో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

ఉట్నూర్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరంలోని కోటిలో ఉన్న మహిళ విశ్వ విద్యాలయానికి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టడంతో రజక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని హస్నాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రజక సంఘం నాయకులు, మాజీ ఉప సర్పంచ్ నేదునూరి అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి సీఎం రేవంత్‌రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్రపటాలకు ఆపలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లూరి మదన్‌రావు, జావిద్, హాలోనాయక్, సాయికిరణ్, ఉమా, నాగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

'పీవీ రావు కృషి మరువలేనిది'

బోథ్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): మాలల సంక్షేమం కోసమే కాకుండా దళితుల అభ్యున్నతికి పివి రావు ఎంతగానో కృషి చేశారని మాల సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం బోథ్‌లో పివి రావు 19వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పోరాట పటిమను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం మండల నాయకులు బోడ లక్ష్మణ్, జాయింట్ సెక్రెటరీ మునేశ్వర్, గ్రామ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

● గడ్డం వెంకటస్వామి(కాకా)కి ఘన నివాళి

నేరడిగొండ(ఆంధ్రజ్యోతి): దివంగత పీవీ రావు ఉమ్మడి రాష్ట్ర మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ పీసీసీ అధ్యక్షులు, అలాగే మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) వర్ధంతిని పురస్కరించుకొని వారు మాల జాతికి చేసిన సేవలు వారి త్యాగాలను స్మరించుకుని మండలకేంద్రంలో మాల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుర్మే నారాయణ స్వామి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల మాల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుర్మే నారాయణ స్వామి, మండల మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు నక్కమహేందర్,మండల ఉపాధ్యక్షులు మద్దెల నారాయణ స్వామి, మాల సంక్షేమ సంఘం నాయకులు యాట అనిల్, పట్టెపు మహేందర్, ఆకుల గంగన్న, తదితరులు పాల్గొన్నారు.



ధీమానివ్వని బీమా!

(5వ పేజీ తరువాయి...)

ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. గతంలో కొంత మంది కౌలు రైతులకు రుణ అర్హత కార్డులను అందించినా.. ప్రస్తుతం అలాంటి ప్రయత్నం కూడా అధికారులు చేయడం లేదంటున్నారు.

బాధిత కుటుంబాలు ఆగమాగం

కుటుంబ పెద్దదిక్కును కోల్పోతున్న కౌలు రైతు కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో పడి ఆగమాగమవుతున్నాయి. కుటుంబాన్ని పోషించే రైతులే మరణించడంతో ఆ భారమంతా మహిళలపై పడుతోంది. కొన్ని కుటుంబాలపై ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ పడుతోంది. కుటుంబాన్ని పోషించుకునేందుకు కుటుంబమంతా వ్యవసాయ పనులు, కూలీ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కొంతమంది విద్యార్థులు మధ్యలోనే చదువులు నిలిపి వేస్తూ కుటుంబ భారాన్ని భుజాన వేసుకుంటున్నారు. ఇలా రకరకాలుగా కౌలు రైతుల కుటుంబాలు చిన్నాభిన్నమైపోయి రోడ్డున పడుతున్నాయి. ఉన్న అప్పులు తీర్చేందుకు గుంట భూమి కూడా లేక పోవడంతో రెక్కల కష్టాన్నే నమ్ముకుంటున్నారు. పేదరికం, ప్రకృతి వైపరీత్యాలు వెంటాడడంతో కౌలు రైతు కుటుంబాలు కడు దయనీయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. కనీసం ఆపద్బంధు పథకం కూడా కౌలు రైతులకు వర్తించడం లేదు. ఆపద సమయంలో దాతలు ఇచ్చే సహాయంతోనే సరిపెట్టుకుంటున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

నేరడిగొండ, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన ఎస్ మమతకి మంజూరైన రూ.13500 విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ నేరడిగొండలో అందజేశారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, ప్రీతంరెడ్డి, గులాబ్, సురేందర్, లక్ష్మణ్, భూషణ్, తదితరులున్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

బజార్‌హత్నూర్, డిసెంబర్ 22(ఆంధ్రజ్యోతి): మండలం పరిధిలోని 30 గ్రామపంచాయతీల లలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. ప్రజా పాలన దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను గ్రామాల వారిగ ఆయ పంచాయతీ కార్యదర్శులకు పంపించడంతో వారు క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

జైనథ్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గడ్డం స్వామిరెడ్డి(49) కడుపునొప్పి భరించ లేక శనివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్సై వి.పురుషోత్తం వివరాల ప్రకారం.. మృతుడు గడ్డం స్వామిరెడ్డి గత ఆరు నెలలుగా తీవ్ర కడుపు నొప్పితో బాధ పడుతున్నాడు. శనివారం అర్ధరాత్రి తన ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు 108కు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి 108లో తరలించారు. చికిత్స పొందుతు ఆదివారం తెల్లవారు జామున మరణించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై సంఘటన స్థలానికి చేరుకుని శవపంచనామ నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ మార్చురీకి తరలించారు. మృతుడికి భార్య మమతతో పాటు కుమారుడు అక్షయ్‌రెడ్డి, కుమార్తె అంకితలున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పురుషోత్తం పేర్కొన్నారు.

వెండి, బంగారు వర్తక సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక



అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గెలుపొందిన గోపాల్, శ్రీకాంత్

భైంసా, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): భైంసా వెండి, బంగారు వర్తక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మైస గోపాల్, కోర్వ శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఆదివారం సంఘం ప్రతినిధులు కలికోట రాములు, ఎస్.భూమన్న, అల్లాడి ప్రకాష్, బద్రీ రవీంద్రమూర్తిల సారధ్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జరిగింది. ఇందులో సంఘ అధ్యక్ష పదవికి మైస గోపాల్, బెజ్జంకి రవి, మాటేగామ్ భోజన్నలు, ప్రధాన కార్యదర్శి స్థానానికి కోర్వ శ్రీకాంత్, రమేష్‌లు పోటీ పడ్డారు.దీంతో ఎన్నికల అధికారులు ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఎన్నిక నిర్వహించారు. ఇందులో అధ్యక్షునిగా మైస గోపాల్, ప్రధాన కార్యదర్శిగా కోర్వ శ్రీకాంత్‌లు గెలుపొందారు. విజేతలకు సంఘ ఎన్నికల అధికారులు గెలుపు ధృవీకరణ పత్రాలు అందచేయగా సంఘ సభ్యులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు బహుకరించారు. ఈ సందర్భంగా సంఘ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మైస గోపాల్, కోర్వ శ్రీకాంత్ మాట్లాడుతూ సంఘం బలోపేతమే ధ్యేయంగా, సభ్యుల స oక్షేమమే పరమావదిగా పెట్టుకొని పాటుపడుతామని వెల్లడించారు. సంఘ సీనియర్ సభ్యులు, మాజీ కార్యవర్గ ప్రతినిధుల సూచనలు,సలహాలకు అనుగుణంగా వెండి,బంగారు వర్తక సంఘాన్ని మార్గదర్శకమైన రీతిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

● పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు మహేందర్

నిర్మల్‌రూరల్, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): సర్వశిక్షా అభియాన్ సిబ్బందికి మద్దతుగా పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు మహేందర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు విద్యాశాఖలో పని చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. గత 13 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో అద్విత్, గజానంద్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాఖ్యాత, పద్యకవి వెంకట్‌కు సన్మానం

ముథోల్, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లాలోని షా రాజీపేటలో ఆదివారం జరిగిన బహుమతులు, సన్మాన సభలో నిర్మల్‌కు చెందిన ప్రముఖ వ్యాఖ్యాత, పద్యకవి బి.వెంకట్ శ్రీమద్భగవద్గీత ఆధ్యాత్మిక సేవా సన్మానాన్ని అమెరికాకు చెందినగట్టు నర్మదా- వేణుగోపాలకృష్ణ మూర్తి చేతుల మీదుగా పొందారు. గీతా జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలోని భువనగిరి యాదాద్రి జిల్లా సమీపాన గల ఆలేరు దగ్గరలో నిర్మించిన భారతదేశంలోని మొట్టమొదటి గీతాస్థూపం ఆధ్యాత్మికక్షేత్రంలో నిర్వహించిన శ్రీమద్భగవద్గీత శ్లోక పఠనస్పర్ధల్లో డిసెంబరు 1వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరిగిన ఆధ్యాత్మిక పరమైన సేవాకార్యక్రమాల్లో విశిష్టమైన సేవలందించారు. కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికోపన్యాసకులు, గీతాన్యాయనిర్ణేతలు - సౌమిత్రి శ్రీధరాచార్యులు, డా॥శ్రీభాష్యం శ్రావణ్‌కుమార్, ఆడెపు అంజనేయులు, మహేందర్ రెడ్డి సంపత్ కుమార్, వెంకట్రామయ్య, రాము, జే.తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కవి వెంకట్‌ను సన్మానిస్తున్న దృశ్యం

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

● అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్



మాట్లాడుతున్న సుమన్ కుమార్

లోకేశ్వరం, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పుష్పూర్ గ్రామంలో సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఆదివారం కేంద్ర, రాష్ట్ర పార్టీల పిలుపు మేరకు ప్రాథమిక సభ్యత్వం ముగించుకొని పుష్పూర్ గ్రామంలో పోలింగ్ బూత్‌లకు అధ్యక్ష, కార్యదర్శులను నియమించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి బీజేపీ కమిటీ సభ్యులందరూ సిద్ధంగా ఉండి భాజాపా అభ్యర్థులందరినీ గెలుపు దిశగా పని చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, నరేంద్ర మోడీ నాయకత్వాన్ని, ఎమ్మెల్యే పవర్ రామారావుపటేల్ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులున్నారు.



దుంపల లక్ష్మణ్ మృతదేహం

ఉరి వేసుకొని ఒకరి ఆత్మహత్య

లోకేశ్వరం, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొడిసెరా గ్రామానికి చెందిన దుంపల లక్ష్మణ్ (30) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. దుంపల లక్ష్మణ్‌కు మైలాపూర్ బారసకు చెందిన ప్రమీలతో వివాహమైంది. లక్ష్మణ్ అతని భార్య ప్రమీణ కొంతకాలంగా గొడవలు పడుతుండేవారని, ఈ గొడవల కారణంగానే ప్రమీల 3నెలల క్రితం పిల్లలను తీసుకొని ఆమె పుట్టింటికి వెళ్లింది. అప్పటినుంచి లక్ష్మణ్ మనస్తాపానికి గురయ్యాడు. అతని చెల్లి లక్ష్మీ పొలం పనులు ముగించుకొని ఇంటికి వచ్చి వంట చేసుకొని తిని గదిలో ఉన్న తన అన్నను భోజనానికి పిలువగా తలుపులు తీయలేదు. దీంతో కిటికీలోంచి చూడగా దూలానికి ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడు. ఈ మేరకు లోకేశ్వరం ఎస్సై అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

నేడు పట్టణంలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిర్మల్ రూరల్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఆస్రా కాలనీ, విజయనగర్ కాలనీలో విద్యుత్ లైన్ మరమ్మతుల దృష్ట్యా సోమవారం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డీఈ నాగరాజు తెలిపారు.

తురాటి గోపాలమిత్రకు కన్నీటి వీడ్కోలు

నర్సాపూర్(జి), డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తురాటి గ్రామానికి చెందిన సట్ల రమేష్ (41) అనారోగ్య కారణాలతో ఆదివారం మృతిచెందాడు. తురాటి గ్రామానికి చెందిన సట్ల రమేష్ గత కొంతకాలంగా జాండిస్‌తో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించినా ప్రాణం దక్కలేదని కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గత 16 ఏళ్లుగా గోపాలమిత్రగా విధులు నిర్వహించాడు. ఆదివారం సాయంత్రం తురాటి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

కనుమరుగవుతున్న కరత్వాడ వరదకట్ట!



కరత్వాడ ప్రాజెక్టు వద్ద తరలిపోయిన మొరం

బోథ్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కరత్వాడ ప్రాజెక్టు సమీపంలో వరదనీరు ఉప్పొంగకుండా ఏర్పాటు చేసిన వరద కట్ట క్రమంగా కనుమరుగవుతోంది. మొరం మాఫియా ధన దాహానికి రాత్రికి రాత్రి వరద అడ్డుకట్ట నుంచి మొరం తర లించుకుపోతున్నారు దీంతో వరదకట్ట ప్రమాదవస్థాయికి చేరుకుంటుంది. వర్షాకాలం వరద ఉధృతి ఉంటే నీటి ప్రవాహాన్ని అడ్డుకోవాల్సిన కట్ట వరద తాకిడికి పుట్టుకుపోయే ఆస్కారం ఉంది. దీంతో వరద నీరు సమీప పంట పొలాలను ముంచివేసి ఆర్థికంగా నష్టం కలిగే ఆస్కారం ఉంది. అధికారులు మొరం కట్ట నుంచి తరలి పోకుండా చూడాల్సిన అవసరం ఉంది.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

ముజ్గి గ్రామంలో అన్నదానం

నిర్మల్ రూరల్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముజ్గి గ్రామంలో శ్రీరామ మందిర ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్, వీడీసీ చైర్మన్ జక్కుల ప్రభాకర్, కండెల ప్రకాష్, గ్రామస్థులు పాల్గొన్నారు.



బోధనలు చేస్తున్న ఫాస్టర్ సంతోష్

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

భైంసా, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జీసస్ మిరాకిల్ చర్చిలో ఆదివారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల నేపథ్యంలో చర్చిని శోభాయమానంగా అలంకరించారు. చర్చి ఫాదర్ సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో డివిజన్ పరిధిలోని క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఏసు క్రీస్తును ఆరాధిస్తూ ప్రార్ధనలు, భజనలు, గీతాలాపనలు చేపట్టారు. క్రీస్మస్ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా చర్చ్ ఫాదర్ సంతోష్ బైబిల్ వాఖ్యములను బోధించారు.యేసు మార్గం అనుసరణీయమన్నారు. ప్రతి ఒక్కరూ తమ తోటి మానవుల పట్ల మానవత్వం, దయాగుణంతో వ్యవహరించాలన్నారు. తోటి వారికి సహాయ పడాలని, అపుడే యేసు ప్రభువు అనుగ్రహం పొందుతారని తెలిపారు. మనుషులు దైవభక్తి కలిగినపుడే సన్మార్గంలో నడుస్తారని పేర్కొన్నారు. ఇలాంటి తరుణంలోనే శాంతి, సౌభాగ్యాలు, ఆత్మీయ, అనురాగాలు విరాజిల్లుతాయన్నారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చీలు



ముస్తాబైన తరోడా చర్చి

ముథోల్, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌తోపాటు మండలంలోని తరోడా, ఎడ్‌బిడ్, వెంకటాపూర్, సరస్వతి నగర్ తదితర గ్రామాల్లో చర్చిలు అందంగా ముస్తాబయ్యాయి. బుధవారం నిర్వహించే క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు క్రైస్తవులు ఏర్పాట్లుచేశారు. చర్చిలకు రంగురంగుల విద్యుత్‌దీపాలను అలంకరించారు.



ముస్తాబైన ఎడ్‌బిడ్ చర్చి

కొత్త ట్రెండ్ గోల్డెన్‌హ్యాండ్స్





చేతి వేళ్లకు ధరించిన ఉంగరాలు

సెంటిమెంట్ కాదు సరదాగానే

● కొట్టె గజానంద్ పాటిల్, నాయకులు

ఉంగరాలు సరదాగా ధరిస్తున్నాను. నాకు ఇవి సెంటిమెంట్ కాదూ. చిన్నప్పటి నుంచి ఉంగరాలు ధరిస్తూనే ఉన్నాను. పెద్దవాడిని అయ్యాక ఉంగరాల సైజ్ పెరిగింది. అంతే నాకున్న ఇదో సరదా.. ఉంగరం ధరించడం స్వతహా వచ్చింది.

భైంసా, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మగువల మనస్సును ఇట్టే దోచుకునే ఖనిజం బంగారం.. ఈ పసిడిని ఇష్టపడని మహిళలు ఉండరు. పురుషులకు కూడా బంగారంపై కాస్త మక్కువనే చెప్పాలి. అయితే అందరూ ధరించే పరిస్థితి తక్కువ. కొందరు రాజకీయ నాయకులు గత దశాబ్ద కాలంగా వారి వారి చేతి వేళ్లకు బంగారు ఉంగరాలు పెద్దవి ధరించడం మొదలు పెట్టారు. కొంతమంది తమ అదృష్టంగా భావించి పలు రత్నాలను ధరించడం పరిపాటిగా మారింది. ఇందులో కనకపు పుష్యరాగం, పగడం, వజ్రం, వైడూర్యం, ముత్యం, నీలం, కెంపు తదితర బంగారు ఉంగరాలను తయారు చేయించుకుని ధరిస్తున్నారు. వాటిని ధరించడం వల్ల తమకు శుభం జరుగుతుందనే విశ్వాసమే వీటన్నింటికి ముఖ్యకారణం. మరికొంత మంది సరదాగా పెట్టుకోవడం మొదలు పెట్టుకుని అలా అలవాటు చేసుకుంటున్నారు. ఇది దర్పా, దర్పణానికి చిహ్నంగా చెప్పడం కొసమెరుపు. ఈ విధానం ఇప్పుడు సమాజంలో కొత్త ట్రెండును సెట్ చేసింది. కేవలం ఒకరిద్దరు మాత్రమే ఏ రంగులో చూసినా చేతినిండా బంగారు ఉంగరాలు, మండ గొలుసులతో కనిపించే వారు. ఇప్పుడు వీరి సంఖ్య పెరుగుతోంది. ఈ గోల్డెన్ హ్యాండ్‌ల సంఖ్య క్రమేపి పెరుగుతుంది. ఇంకా చెప్పాలంటే ఈ ఉంగరాల రాజులు భైంసా రెవెన్యూ డివిజన్ పరిధిలో అధికంగా తారసపడుతారు. శరీర ధారుడ్యం బట్టి చేతివేళ్లు, సైజులకు అనుగుణంగా గ్రాము నుంచి 5 గ్రాముల వరకు బంగారు ఉంగరాలు ధరిస్తున్నారు. ఈ ఉంగరాలను ధరించే వారిలో అధిక శాతం వ్యాపారులే. అయితే అక్కడక్కడా అడపదడపా రాజకీయ నాయకులు కనిపిస్తున్నారు. అయితే మహిళలు ధరిస్తున్న వాటితో పోల్చితే ఈ గోల్డెన్ హ్యాండ్స్ బాబులు ధరించేవే ఎక్కువేనని చెప్పాలి. ఈ పెద్ద పెద్ద ఉంగరాలు ధరించిన వాళ్లు ముఖ్యమైన పనులు మొదలు పెట్టిన పుడు ఇష్టదైవాన్ని తలచుకుని ఆ బంగారు ఉంగరాలను కళ్లకు అద్దుకుంటారు. నేటి యువతరం కొత్త ట్రెండ్‌ను అనుసరిస్తున్న తరుణంలో వీరు ట్రెండ్‌ను సెట్ చేస్తున్నారు. గోల్డెన్ హ్యాండ్స్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక



ఎంపికైన భైంసా మైనార్టీ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులు




ఎంపికైన దేగాం గ్రామ జడ్పీ పాఠశాల బాలికలు

భైంసా, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల క్రీడ ప్రతిభను వెలుగు తీసేందుకు గాను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహిస్తున్న సీఎం కప్-2024 ఆటల పోటీలు చివరి అంకానికి చేరుకున్నాయి గ్రామ స్థాయి నుంచి ప్రారంభమైన క్రీడా పోటీలు మండల, జిల్లా స్థాయిల్లో పూర్తయ్యి రాష్ట్ర స్థాయి ఘట్టానికి చేరుకున్నాయి. ఈ నెల 27 నుంచి హైదరాబాద్‌లో ఏడు రోజులు పాటు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయి. ఈ నెల 16 నుంచి 21 వరకు నిర్మల్‌లో జరిగిన జిల్లా స్థాయిలో పోటీల్లో క్రీడా ప్రతిభను చాటుకున్న క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. భైంసా పట్టణంలోని మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఫుట్‌బాల్ విభాగంలో అబ్దుల్ రెహమాన్, అయాన్ ఉల్లా ఖాన్, హ్యాండ్ బాల్ విభాగంలో డానిష్, షోహేబ్, జోహేబ్, రెజ్లింగ్ విభాగంలో కె. యోగేష్ (60 కిలోల విభాగం), అబ్దుల్ ముదసిర్ (74 కిలోల విభాగం). వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ఎండీ జైద్, జావేలిన్ త్రో విభాగంలో ఎస్‌కే. జైద్, షూటింగ్ విభాగంలో ఎండీ షాదాబ్ ఖాన్, సయ్యద్ ఫరాజ్ ఆలీలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ ఎం.ఎ. జబ్బార్, వైస్ ప్రిన్సిపల్ గంధం సాయినాథ్‌లు తెలిపారు. ఆదివారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఉపాధ్యాయులు,విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు బహూకరించారు. కబడ్డీ పోటీలకు దేగాం జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 8 మంది బాలికల ఎంపిక రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు భైంసా మండలంలోని దేగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 8 మంది బాలికలు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి పోటీల్లో క్రీడ నైపుణ్యాన్ని ప్రదర్శించిన పాఠశాలకు చెందిన 3 మంది బాలికలు సబ్ జూనియర్, 5 గురు బాలికలు జూనియర్ విభాగాల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లుగా ఆ పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఎంఎ అజీమ్ తెలిపారు. సబ్ జూనియర్స్ విభాగంలో నందిని, సంధ్యా, విజయ, జూనియర్స్ విభాగంలో శ్రీజ, అలేఖ్యా, శివరాణి, సంధ్యా, నందినిలు తదితరులు ఉన్నారు.

ఇంకా అమలు కాని కొత్త మెనూ

● సంక్షేమ హాస్టల్‌లో అందని పౌష్టికాహారం

బోథ్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నామని ప్రతిరోజు విద్యార్థులకు గుడ్డును పెడుతున్నామంటూ ప్రచారం చేశారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క సైతం ఆమె చేతుల మీదుగా మెనూ విడుదల చేయడం జరిగింది. అయితే ప్రభుత్వ అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వంలోని నాయకులు మెనూ చార్టులను విడుదల చేశారు.



పాట్నాపూర్ ఎస్టీ హాస్టల్లో గోడకు అతికించిన మెనూ

● చార్ట్‌కే పరిమితమైన మెనూ

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాల్సి ఉంది. అయితే మెనూలో ఉన్న భోజనం పెట్టేందుకు కొన్ని రకాల వస్తువులు రాకపోవడంతో ఉన్న భోజనం తోటే సరిపెట్టాల్సి వస్తుంది. ఆహారంలో నెయ్యితో పాటు గుడ్లు, ఆకుకూరలు అందించాల్సి ఉంది. అయితే ఇప్పటివరకు నెయ్యి సరఫరా కాకపోవడంతో విద్యార్థులు ఆహారంతోపాటు నెయ్యికి నోచు కోవడం లేదు. మరోవైపు మండల కేంద్రాలకు దూరంగా ఉండే ప్రాంతాల్లో ఉండే హాస్టళ్లకు ఆకుకూరలు సైతం అందని ద్రాక్షగా మారింది. సకాలంలో ఆకుకూరలు దొరకగా పప్పుతోనే సరిపెట్టుకోవాల్సి వస్తుందని అంటున్నారు

● కొండెక్కిన కోడిగుడ్డు

ప్రభుత్వపరంగా కోడి గుడ్డుకు ఐదు రూపాయల ధర చెల్లిస్తూ ఉండడంతో కోడి గుడ్డును సరఫరా చేసే కాంట్రాక్టర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. బహిరంగ మార్కెట్లో కోడిగుడ్డు ఏడు రూపాయలకు లభిస్తుండడంతో ప్రభుత్వం చెల్లించే ధర గిట్టుబాటు కాకపోవడంతో కోడి గుడ్డను సరఫరా చేసేందుకు వెనుకడుగు వేస్తున్నారు. దీంతో హాస్టల్ విద్యార్థులకు కోడిగుడ్డు లభించడం లేదని వాపోతున్నారు.

● వచ్చిన వాటితో భోజనం పెడుతున్నాం

ప్రభుత్వం ఏది సరఫరా చేస్తే ఆ సామాగ్రితో భోజనం పెడుతున్నాం అని హాస్టల్ వార్డెన్లు పేర్కొంటున్నారు. కొన్ని రకాల ఆహార ధాన్యాలు సరఫరా అవుతున్నాయని ఆకుకూరలు బయట మార్కెట్ నుంచి తీసుకురావాల్సి వస్తుందన్నారు. ఈ మధ్య కోడిగుడ్ల ధరలు పెరగడంతో సరఫరాలో కొంత జాప్యం జరుగుతుందని అంటున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వండడం లేదని పలువురు అంటున్నారు.

ఆకట్టుకుంటున్న మహాయాగ మహోత్సవం



విద్యుత్ కాంతులతో తోరణం



యాగశాల

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో ఆదివారం నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు జరుగనున్న 85వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం ప్రజలను భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఈ మేరకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన దేవుళ్ల చిత్రపటాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.విద్యుత్ కాంతులతో దేవుళ్ల చిత్రాలు కాంతులతో వెదజల్లుతుండగా భక్తులు ప్రజలు సంబరమ్మార్యానికి లోనవు తున్నారు. యాగం ప్రారంభం కానుండడంతో ఇప్పటికే డైట్ కళాశాల మైదానంలో చేసిన ఏర్పాట్లు అందరిని ఆకట్టుకోగా విద్యుత్ కాంతుల మధ్య దేవుళ్ల చిత్రాలు మిరిమిట్లు గొలిపే కాంతులతో ప్రజలను భక్తులను ఆకర్షిస్తున్నాయి. 14 రోజుల పాటు జరుగనున్న ఈ 85వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవంకు ఆదిలాబాద్ జిల్లాతో పాటు చుట్టు ఉన్న ఇతర జిల్లాల ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు.

(ఆదిలాబాద్ ఆంధ్రజ్యోతి స్టాఫ్‌ఫోటోగ్రాఫర్)



సతీ సమేతంగా పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

యాగం అభినందనీయం..

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ డైట్ మైదానంలో విశ్వశాంతి మహాయాగ మహో త్సవం ఘనంగా ప్రారంభమైంది. శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిజీ నేతృత్వంలో జరుగుతున్న విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో భాగంగా చతుర్వే పూర్వక మహా గణపతి తొలిరోజు వివిధ పూజాది కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ సతీ సమేతంగా పాల్గొని పూజలు చేశారు. లోక కల్యాణార్థం మహా యాగాన్ని నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు.

అర్ధాంతరంగా ఆగిన మూత్రశాలల నిర్మాణం

● విద్యార్థినులకు తప్పని తిప్పలు

బోథ్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మూత్రశాలల నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయింది. మన ఊరు-మనబడి కింద మంజూరైన పాఠశాలలో నిర్మిస్తున్న మూత్రశాలలు మధ్యలోనే ఆగిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు విద్యార్థినిల ఇబ్బం దులను దృష్టిలో ఉంచుకొని మూత్రశాల నిర్మాణం సత్వరమే చేపటాల ని విద్యార్థులు కోరుతున్నారు. మూత్రశాలలు లేకపోవడం వల్ల పాత మూత్రశాలని వినియోగించుకుంటున్నారు. విద్యార్థుల సంఖ్య అనుగుణంగా మూత్రశాలలు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు.



బోథ్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో అర్ధాంతరంగా ఆగిపోయిన మూత్రశాలలు

జిల్లాలో చలితీవ్రత తగ్గుముఖం

ఆదిలాబాద్, డిసెంబరు22 (ఆంధ్ర జ్యోతి): ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు పెరిగి పోవడంతో చలి తీవ్రత తగ్గుముఖం పట్టింది. ఆదివారం జిల్లా సగటు గరిష్ట ఉష్ణోగ్రతలు 30.3 డిగ్రీలు కాగా 13.7 కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే బేలలో 14.0 మావ లలో 14.1 తలమడుగులో 14.2 నేరడిగొండలో 15.0 కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గత రెండు మూడు రోజులుగా జిల్లా వ్యాప్తంగా చలి ప్రభావం పెద్దగా కనిపించడం లేదని స్థాని కులు పేర్కొంటున్నారు.



చలిమంటలు కాగుతున్న ప్రజలు

పెరిగిన విద్యుత్ మోటార్ల చోరీలు!



కాంచేరు పెద్దమ్మ ఆలయ సమీపంలో ఖాళీగా దర్శనమిస్తున్న పైపులు

● వరుసగా విద్యుత్ మోటార్ల దొంగతనం
● వారం రోజుల వ్యవధిలో ఐదు చోరీలు
● ఆరు నెలల క్రితం సైతం ఎత్తుకెళ్లిన దుండగులు
● తాజాగా మళ్లీ ఘటనలు
● పంట పంటకు కొత్త మోటార్ కొనుగోలు చేస్తున్నామని రైతుల ఆవేదన



ఖాళీగా దర్శనమిస్తున్న పైపు

ఖానాపూర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్ ప్రాంతంలో ఓవైపు తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడిన దొంగల కన్ను ఇప్పుడు వ్యవసాయ క్షేత్రాల్లోనే విద్యుత్ మోటార్లపై పడింది. వ్యవసాయ బావుల వద్ద, రెంకోని వాగు, గోదావరి నది తీరాలలో తమ వ్యవసాయ క్షేత్రాలకు నీటిని తీసుకు వెళ్లేందుకు రైతులు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్లను దొంగలు అపహరించుకపోతున్నారు. దీంతో ఖానాపూర్ మండల రైతన్నల పరిస్థితి 'గోరు చుట్టుపై రోకలి పోటు' అన్నచందంగా మారుతోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను పశుపక్షాదుల నుంచి, క్రిమి కీటకాల నుంచి కాపాడుకునేందుకే కంటి మీద కునుకు లేకుండా ఇబ్బంది పడుతున్న అన్నదాతకు వారం రోజులుగా దొంగలు బెంబేలెత్తిస్తున్నారు. వానకాలంలో సాగుచేసిన వరి పంట చేతికందిన నేపథ్యంలో ఆ పంటను మార్కెట్‌లో విక్రయించి తిరిగి యాసంగి పంటను వేసేందుకు సన్నద్ధమవుతున్న అన్నదాతకు ఈ దొంగలు అదనపు భారాన్ని మోపుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఖానాపూర్ మండలంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ మోటార్ల దొంగతనం ఎక్కువయ్యాయి.

వారం రోజుల వ్యవధిలోనే ఐదారు విద్యుత్ మోటార్ల అపహరణ...

ఖానాపూర్ మండలంలో గత వాన కాలం పంట ప్రారంభానికి ముందు రెండు, మూడు చోట్ల వ్యవసాయ విద్యుత్ మోటార్ల దొంగతనం జరిగింది. దీంతో అప్పట్లో రైతులు పోలీసులను సైతం ఆశ్రయించారు. అయినప్పటికీ విద్యుత్ మోటార్ల దొంగతనం మాత్రం ఆగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మండల కేంద్రం శివారు ప్రాంతంలోని కాంచేరు పెద్దమ్మ ఆలయ సమీపంలోని వ్యవసాయ క్షేత్రాలకు సంబంధించిన విద్యుత్ మోటార్లను రెంకోని వాగు నుండి దొంగలు అపహరించుకుపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం రోజు రాత్రి ఒక విద్యుత్ మోటార్‌ను అపహరించుకుపోయిన దొంగలు శుక్రవారం రాత్రి మరో రెండు విద్యుత్ మోటార్లను అపహరించుకుపోయినట్లు రైతులు చెబుతున్నారు. ఖానాపూర్‌కు చెందిన బనవేణి నరేష్, కీర్తి రవి, మేదరి రాజులకు చెందిన సబ్‌మెర్సిబుల్ మోటార్లను దొంగలు ఎత్తుకెళ్లినట్లు వారు తెలిపారు. తమతో పాటు మండలంలోని సదర్మాట్ ఆనకట్ట ప్రాంతంలో ఏర్పాటు చేసిన మరో రెండు మూడు సబ్‌మెర్సిబుల్ మోటార్లను దొంగలు అపహరించుకు వెళ్లారని రైతులు చెబుతున్నారు. గత వర్షాకాలం ఆరంభంలో సైతం తన విద్యుత్ మోటార్‌ను దొంగలు ఎత్తుకెళ్లినట్లు కీర్తి రవి అనే రైతు వేదన వ్యక్తం చేశారు. తాను వర్షాకాలం పంట కోసం కొత్త మోటార్‌ను కొనుగోలు చేశానని తిరిగి యాసంగి పంట ప్రారంభం ముందు తాజాగా విద్యుత్ మోటార్‌ను దొంగలించారని రైతు పేర్కొన్నారు. దీంతో తనకు ఆరు నెలల వ్యవధిలోనే 75 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని కన్నీటి పర్యంతమయ్యారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట తాలూకు డబ్బులు పూర్తిగా విద్యుత్ మోటార్ల కొనుగోలు కోసమే వెచ్చించానని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితం తన వ్యవసాయ క్షేత్రంలోని విద్యుత్ మోటార్ అపహరణకు గురికావడంతో శనివారం ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు సైతం చేసినట్లు రైతు రవి తెలిపారు. దొంగలు అపహరించుకుపోయిన సబ్మెర్సిబుల్ మోటార్లకు ఒక్కో దానికి రూ. 30 వేల వరకు విలువ ఉంటుందని రైతులు చెబుతున్నారు. విద్యుత్ మోటార్లతో పాటు విద్యుత్ తీగలను సైతం దొంగలు అపహరించుకుపోయి వెళ్లారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నార్లు పోసుకున్న వేళ విద్యుత్ మోటార్లు దొంగతనానికి గురికావడంతో నారుమల్లు ఎండిపోతున్నాయని రైతులు చెబుతున్నారు. తమ వ్యవసాయ క్షేత్రాలను అధికారులు సందర్శించి తమకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, రాయితీపై విద్యుత్ మోటార్లను అందజేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.

విద్యుత్ మోటార్ల దొంగలను గుర్తిస్తాం...

● రాహుల్ గైక్వాడ్, ఎస్సై ఖానాపూర్



ఖానాపూర్ శివారు ప్రాంతంలో విద్యుత్ మోటార్ల దొంగతనం జరిగినట్లు రైతు చేసిన ఫిర్యాదు అందింది. విద్యుత్ మోటార్ల దొంగలను గుర్తించే పనిలో ఉన్నాం. ఖచ్చితంగా దొంగలను పట్టుకుని చట్టపరంగా శిక్షిస్తాం.

దొంగల దాటికి ఆరు నెలల వ్యవధిలో 70 వేలకు పైగా నష్టపోయాను...

● కీర్తి రవి, రైతు, ఖానాపూర్

ఈ దొంగల దాటికి ఆరు నెలల వ్యవధిలో రూ. 70 వేలకు పైగా నష్టపోయాను. గత రెండు పంటల నుంచి పంట ప్రారంభానికి ముందే విద్యుత్ మోటార్లను దొంగలు ఎత్తుకెళ్తున్నారు. వానకాలం పంటకు ముందు ఒక విద్యుత్ మోటార్‌ను ఎత్తుకెళ్లడంతో కొత్త మోటార్లు కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నాను. తాజాగా శుక్రవారం రాత్రి మరో విద్యుత్ మోటార్‌ను సైతం దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లోను ఫిర్యాదు చేశాను. అధికారులు స్పందించి తమ వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలి.

FOR CHANGE OF NAME OF WIVES OF SERVING SOLDIERS

I, THOKALA SUJATHA SPOUSE OF UTNOOR PRAMOD KUMAR RESIDING AT H.NO. 6-78, VILL: GOLLAMADA, POST : GOLLAMADA,TEH: NARSAPUR (G), DIST. NIRMAL, STATE: TELANGANA, PIN: 504109 HAVE CHANGED MY NAME FROM THOKALA SUJATHA TO UTNOOR SUJATHA VIDE AFFIDAVIT DATED 19 DEC. 2024 BEFORE NAYEEMULLAKHAN/ NIRMAL NAME AND PLACE OF COURT

మీ శ్రేయస్సు కోరే వారికి అందించండి...
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
మీ ఆత్మీయులలో.. మీ సహోద్యోగులలో... మీ కుటుంబ సభ్యులలో...
ఎవరైనా రిటైర్ అవుతున్నారా ?
అలాంటి వారు తమ విధి నిర్వహణలోని అనుభవాలు, సలహాలు, సూచనలు ఇచ్చి మీ అభివృద్ధికి మార్గదర్శకులై ఉంటారు. అయితే వారికి తీపి గుర్తుగా, మీ అమూల్యమైన కానుకగా శుభాభినందనలు తెలుపాలనుకుంటున్నారా ! అయితే ఇప్పుడు ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా మీ ఆత్మీయులకు ప్రకటనలతో వారి ఆనందాన్ని మరింత రెట్టింపు చెయ్యండి.
అందుకు మా ప్రకటనల ప్రతినిధి మీ అందుబాటులోనే ఉన్నారు.



ఆంధ్రజ్యోతి
అందిస్తుంది సులువైన మార్గం ఉద్యోగ విరమణ ప్రకటనలకు
25%
ఆదిలాబాద్
9985411291
నిర్మల్ : 8096677672



మాట్లాడుతున్న మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ పవర్ యశోద

ఆడ పిల్లల కోసం ప్రత్యేక రక్షణ చట్టాలు

● జిల్లా కోఆర్డినేటర్ పవర్ యశోద

ఆదిలాబాద్ అర్బన్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలతో జీవితం అక్కడే ముగిసి పోతుందని మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ పవర్ యశోద అన్నారు. పట్టణంలోని ఎస్సీ సంక్షేమ బాలికల వసతి గృహంలో ఆదివారం షూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాలకార్మికుల నిర్మూలన అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఆడ పిల్లల రక్షన కోసం ఉన్న టోల్ ఫ్రీ నంబర్లు, చట్టాలు, హక్కుల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత జిల్లా కో ఆర్డినేటర్ పవర్ యశోద మాట్లాడుతూ ఆడ పిల్లల కోసం ప్రత్యేక రక్షణ చట్టాలు ఉన్నాయని వాటి గురించి విద్యార్థి దశ నుంచే తెలుసుకోవాలన్నారు. బాలికల కోసం 1098, 100, మహిళల కోసం 181 హెల్ప్‌లైన్ నంబర్లు ఉన్నాయన్నారు. అదే విధంగా షీ టీంలు కూడా 24గంటలు పని చేస్తున్నాయని తెలిపారు. బాల్య వివాహాల వల్ల బాలికలకు అనేక అనర్థాలు కలుగుతాయన్నారు. వాటి గురించి తెలుసుకుంటు ప్రతిఘటించాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినట్లు తెలిస్తే 1098కు కాల్ చేయాలన్నారు. ఇందులో సంక్షేమ వసతి గృహాల అధికారులు గంగాదేవి, రోహిని, షూర్ ఎన్జీవో జిల్లా కో ఆర్డినేటర్ వినోద్, ఫీల్డ్ సూపర్ వైజర్ తోట సుమలత, తదితరులు పాల్గొన్నారు.



● భూమిని చదును చేస్తున్న రైతులు

ధీమా ఇవ్వని బీమా!



ఆదిలాబాద్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): భూపట్టా పాస్‌బుక్ కలిగి ఉండి.. ఏ కారణం చేతనైనా రైతు మరణిస్తే ఆపదలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు గత ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. 2018 ఆగస్టు 15నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైతుబీమా పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నారు. ప్రభుత్వమే రైతుల పేరిట ఎల్ఐసీకి పాలసీ సొమ్మును చెల్లిస్తూ రైతు మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ ఉద్దేశం మంచిదే అయినప్పటికీ.. ఎలాంటి భూపట్టా ఆధారం లేని కౌలు రైతులు ఈ పథకానికి నోచుకోవడం లేదు. పంటలను సాగు చేస్తూ.. ప్రమాదవశాత్తు మరణిస్తున్న కౌలు రైతు కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది. ఇప్పటికే ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, బ్యాంకు రుణాలు అందడం లేదు. కౌలు రైతుల రక్షణకు పటిష్ఠమైన చట్టాలు ఉన్నా.. అమలుకు నోచుకోకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. జిల్లాలో సుమారుగా 27,763 మంది కౌలు రైతులు ఉన్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తుంది. అయితే గడిచిన ఏడాది కాలంలో జిల్లా వ్యాప్తంగా 32 మంది రైతులు మృతి చెందగా.. ఇందులో సగం మంది కౌలు రైతులే ఉన్నారు. ప్రకృతి వైపరీత్యాలతోనూ.. పంటలను నష్టపోతున్నా.. ప్రభుత్వం ఆదుకోవడం లేదని కౌలు రైతు కుటుంబాలు వాపోతున్నాయి. కౌలు రైతులను అన్నివిధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాన్న డిమాండ్ వినిపిస్తోంది. అయినా ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణ లేకపోలేదు.

పథకాలన్నీ భూ యజమానికే..

కౌలు రైతులు పంటలను సాగు చేస్తున్నా.. ఎలాంటి ఆధారం లేదన్న కారణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదు. కనీసం ప్రకృతి వైపరీత్యాలతో పంటలు దెబ్బతిన్న ప్రభుత్వం అందించే పంటనష్ట పరిహారం కూడా భూ యజమానుల ఖాతా ల్లోకే వెళ్తోంది. పేరుకే పంటలను సాగు చేస్తున్న కౌలు రైతుకు అసలు గుర్తింపు దక్కడం లేదు. ప్రతియేటా జూన్ మాసంలో కౌలు రైతులను గుర్తించి వారికి బ్యాంకు రుణాలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అలాంటి పరిస్థితులు జిల్లాలో ఎక్కడా కనిపించడం లేదు. రైతుబీమా పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో 4వేల మందికి పైగా రైతులకు బీమా సొమ్మును అందించిన ప్రభుత్వం.. ఏ ఒక్క కౌలు రైతును ఆర్థికంగా ఆదుకోవడం లేదంటున్నారు. కనీసం పండించిన పంటలైనా మార్కెట్లో నేరుగా అమ్ముకునే పరిస్థితి లేదంటే కౌలు రైతుల పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో ఇట్టే తెలుస్తూనే ఉంది. వీటన్నింటికీ అసలు కారణం కౌలు రైతులకు ఎలాంటి ఆధారం లేకపోవడమేనని అధికారులు చెబుతున్నారు. భూయజమానులు కనీసం ఒప్పంద పత్రాలనైనా రాసి

(తరువాయి 6వ పేజీలో...)



ఏడపెల్లి రమేష్ ఫొటోతో కుటుంబ సభ్యులు

ఈ ఫొటోలో కనిపిస్తున్న.. కౌలు రైతు ఏడపెల్లి రమేష్(50) పిప్పల్‌కోటి గ్రామం, భీంపూర్ మండలం. ఈ రైతు ఈ యేడు జనవరిలో పంట దిగుబడులు రావన్న బెంగతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. 12 ఎకరాలను కౌలుకు తీసుకొని 2023లో కురిసిన అతి భారీ వర్షాలకు పంట దెబ్బతిని దిగుబడులు రావన్న దిగులుతో ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య దేవమ్మ పేర్కొన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందలేదని ఆవేదనకు లోనవుతున్నారు. రూ.6.5 లక్షల వరకు అప్పులున్నాయని, ఎలా తీర్చాలనో? అర్థం కావడం లేదంటూ వాపోతున్నారు.



మృతుడు నారాయణ ఫొటోతో కుటుంబ సభ్యులు

పక్కన ఉన్న చిత్రంలో.. మరణించిన కౌలు రైతు చిత్రపటంతో కనిపిస్తున్న వారు మన్నూర్ గ్రామం, గుడిహత్నూర్ మండలానికి చెందిన నారాయణ(41) కుటుంబం. ఈ రైతు గత ఫిబ్రవరి నెలలో ఆత్మహత్యకు పాల్పడ్డాడరాయనకున్న ఒక ఎకరంతో పాటు మరో 8 ఎకరాలను కౌలుకు తీసుకొని వివిధ రకాల పంటలను సాగు చేశాడు. కానీ ఆశించిన స్థాయిలో ఆదాయం రాక పోవడంతో పాటు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక పోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని భార్య ఊర్మిళ వాపోయారు. అప్పులు రూ.4లక్షల వరకు ఉన్నాయని, ఎలా తీర్చాలో? దిక్కుతోచడం లేదని కన్నీరు మున్నీరవుతున్నారు.

- జిల్లాలో రైతు బీమాకు దూరమవుతున్న కౌలు రైతులు
- ఎలాంటి ఆధారం లేక అందని ప్రభుత్వ సహాయం
- కుటుంబ పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో పడుతున్న బాధిత కుటుంబాలు
- రైతు బీమా పథకాన్ని కౌలు రైతులకు వర్తింప చేయాలని డిమాండ్
- జిల్లావ్యాప్తంగా అధికారిక లెక్కల ప్రకారం 27,763 మంది కౌలు రైతులు

కౌలు రైతులను గుర్తించి.. ప్రభుత్వమే ఆదుకోవాలి

: సంగెపు బొర్రన్న, రైతు స్వరాజ్య వేదిక, జిల్లా అధ్యక్షుడు



పంటలను సాగు చేస్తున్న కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వమే ఆదుకోవాలి. ఇతర రైతుల మాదిరిగానే కౌలు రైతులకు రైతు బీమా వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కౌలు రైతు చట్టాలు ఉన్నా.. ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. ఎన్నికల సమయంలోనే కౌలు రైతులు గుర్తుకొస్తున్నా.. ఆ తర్వాత ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు మర్చిపోతున్నాయి.



సీఆర్టీల సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతున్న గడ్డం ప్రకాష్

న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

● కెరమెరి ఎంఈవో గడ్డం ప్రకాష్

● 7వ రోజుకు చేరిన సీఆర్టీల నిరవధిక సమ్మె

ఉట్నూర్, డిసెంబరు22 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్సి టీచర్లు నిరవధిక సమ్మె ప్రారంభించి ఏడు రోజులు కావస్తుంది. ఉట్నూర్ మండలకేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ముందు గిరిజన సంక్షేమ సీఆర్టీలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు ఆదివారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా కెరమెరి మండల విద్యాధికారి గడ్డం ప్రకాష్ మాట్లాడుతూ 20ఏళ్లకు పైగా సీఆర్టీలుగా పని చేస్తున్న గిరిజన నిరుద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీనెల ఒకటిన ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే సీఆర్టీలకు వేతనాలు చెల్లించాలన్నారు. సీఆర్టీలకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం, మిని మం టైం స్కేల్ కల్పించాలని, మహిళ సీఆర్టీలకు 180 రోజుల ప్రసూతం సెలవులు ఇవ్వాలని, సీఆర్టీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్టీల సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు గోడం శ్రీనివాస్, వినంతరావు, సోమేశ్వర్, రమేష్, వంశీ కృష్ణ, కమలాకర్, రామ్‌చందర్, విద్యారాణి, వందన, శంకర్, విజేష్, బాబురావు, శ్రీనివాస్, ముని నాయక్, బద్దులాల్, తదితరులు పాల్గొన్నారు.

● సీఆర్టీల సమ్మెకు టీపీటీఎఫ్ మద్దతు

ఉట్నూర్(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న సీఆర్టీలు సమస్యలను పరిష్కరించాలని ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ముందు చేస్తున్న నిరవధిక సమ్మెకు టీపీటీఎఫ్ సభ్యులు ఆదివారం సమ్మెలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కుంరంభీమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనక వెంకటేశ్వర్‌రావు, ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ సీఆర్టీల సమస్యలు పరిష్కరించడానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గత 20 సంవత్సరాలుగా పని చేస్తూ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ గిరిజన విద్యాభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తున్న సీఆర్టీలకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంరంభీం జిల్లా పెటా ప్రధాన కార్యదర్శి ఆత్రంకృష్ణమూర్తి, ఉపాధ్యాయ నాయకులు శ్యామ్ రావ్, మధుసూదన్, సాంబశివరావు, తిరుపతి, సాగర్, రాజేందర్, అరవింద్, సుందర్, శ్రీధర్, విజేందర్, సంతోష్, నాగోరావ్, కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలి

● సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్

ఆదిలాబాద్ అర్బన్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో ఏఎన్ఎంల సమస్యలపై సమావేశం నిర్వహించారు. పెండింగ్ వేతనాలు తదితర వాటి పై చర్చించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని పాఠశాలలు, ఆశ్రమ వసతి గృహాల్లోని విద్యార్థులకు వైద్య సేవలను అందిస్తున్న ఏఎన్ఎంల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఏడు నెలలుగా వేతనాలు చెల్లించక పోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్, ఆరోగ్యబీమా, పెండింగ్‌లోని ఏడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇందులో ఏఎన్ఎం యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కమల, అనిత, కోశాధికారి సురేందర్, ఉపాధ్యక్షురాలు నర్మద, కామేశ్వరి, జంగుబాయి, అశ్విని, అనిత, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్‌లో పోలీసుల బందోబస్తు

● అదుపులోకి వచ్చిన పరిస్థితి ● ఉట్నూర్ డీఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలతో కవాతు ● 144 సెక్షన్ అమలు



గుడిహత్నూర్‌లో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, ప్రత్యేక బలగాలు



సీఐ భీమేష్‌కు ఫిర్యాదు చేస్తున్న మాంగ్ సమాజం సభ్యులు

గుడిహత్నూర్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఓ మైనర్‌పై జరిగిన సంఘటన నేపథ్యంలో ఆదివారం పరిస్థితి అదుపు లోకి వచ్చింది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితి అదుపు లోకి తీసుకవచ్చారు. ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలతో మండల కేంద్రంలో పోలీసు కవాతు నిర్వహించారు. రాత్రి నుంచి మండల కేంద్రంలో 144 సెక్షన్ విధించారు. శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ఇందులో ఇచ్చోడ సీఐ భీమేష్, ఎస్సై మహేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

● యువకుడిపై చర్యలు తీసుకోవాలి

గుడిహత్నూర్(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఓ మైనర్‌పై జరిగిన సంఘటనలో బాధిత యువకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం మాంగ్ సమాజం సభ్యులు పోలీస్ స్టేషన్‌లో సీఐ భీమేష్‌కు ఫిర్యాదు చేశారు. బాలికకు మాయమాటలు చెప్పి చట్ల పోశెట్టి అనే యువకుడు ఇంట్లో బంధించాడని, అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులో మాంగ్ సమాజం సభ్యులు కుశల్, విఠల్, మారుతి, బాలాజీ, లాహుదాస్, రమేష్, సంజీవ్, సచిన్, తదితరులు ఉన్నారు.

● గుడిహత్నూర్‌లో బంద్

మైనర్ బాలికపై జరిగిన సంఘటనను నిరసిస్తూ మాంగ్ సమాజం ఆధ్వర్యంలో మార్కెట్ బంద్ చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

● బాలిక కుటుంబ సభ్యులకు పరామర్శ

నేరడిగొండ(ఆంధ్రజ్యోతి): శనివారం రాత్రి గుడిహత్నూర్‌లో మైనర్ బాలిక సంఘన తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ ఆదివారం రిమ్స్ ఆసుపత్రిలో బాలిక తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.

అలాగే, విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆదివారం రిమ్స్ ఆసుపత్రిలో బాలిక తల్లిదండ్రులను పరామర్శించారు. ఆయన వెంట గుడిహత్నూర్ మాజీ ఎంపీపీ అండ్ మాజీ ఏఎంసీ చైర్మన్ ఆడే శీల, తదితరులున్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



మహాసభ పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): ఈనెల 28, 29, 30వ తేదీల్లో నల్గొండ పట్టణంలో జరిగే టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.కిష్టన్న, వి.అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ మహాసభలకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారు. విద్యా సదస్సులో పాల్గొనేందుకు మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ ప్రముఖ విశ్లేషకులు ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె.శ్రీనివాస్, జెఎన్యు నాయకురాలు అయిషి ఘోష్‌పాల్గొంటున్నారన్నారు. రాష్ట్ర మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె.శ్రీనివాస్, కార్యదర్శులు శివన్న, గణేష్ మండలాల బాధ్యులు శంకర్, గంగాధర్, శివన్న, అశోక్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



చలితో రైల్వే స్టేషన్‌లో నిద్రిస్తున్న ప్రయాణికులు

జిల్లాలో చలి తీవ్రత తగ్గుముఖం

7లో



పాట్నాపూర్ ఎస్టీ హాస్టల్లో గోడకు అతికించిన మెనూ

మెనూ ఇచ్చారు.. సరఫరా మరిచారు!

● సంక్షేమ హాస్టల్‌లో అమలు కాని మెనూ



జలపాతం వద్ద సందడి చేస్తున్న విద్యార్థులు

కుంటాలకు పోటెత్తిన పర్యాటకులు

నేరడిగొండ, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన కుంటాల జలపాతానికి ఆదివారం పెద్దసంఖ్యలో పర్యాటకులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఆదిలాబాద్‌తో పాటు నిర్మల్, మంచిర్యాల జిల్లాల నుంచి పర్యాటకులు జలపాతం అందాలను తిలకించేందుకు తరలివచాచరు. దీనిలో భాగంగా మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కుంటాల జలపాతాన్ని తిలకించారు. పర్యాటకుల సౌకర్యార్థం అటవి శాఖ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు. చలి కాలం కావడంతో పర్యాటకులు కుంటాల జలపాతాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో రావడంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

ఐక్యంగా సమస్యలను పరిష్కరించుకుందాం

● నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): ఐక్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకుని సంఘం అభ్యున్నతికి పాటు పడాలని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్ పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ పట్టణంలోని సంఘ భవనంలో ఆదివారం జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశాన్ని నిర్వహించారు. సంఘ భవన నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. సమస్యల సాధనకు సంఘంలో సభ్యులుగా చేరి వాటిని పరిష్కరించుకోవాలని అన్నారు. సమావేశంలో అన్ని తాలుకాల అధ్యక్షులు, కార్యదర్శులు జిల్లా సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

సదా మీ సేవలో...
పత్రిక సరఫరాలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నా మరియు కొత్త కాపీ బుక్ చేసుకోవడానికైనా ఈ దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు..
ఆదిలాబాద్ - 93983 85917
ఇచ్చోడ - 85000 38312
అసిస్టెంట్ సర్కులేషన్ మేనేజర్: 99854 11454
బ్రాంచ్ మేనేజర్ సెల్: 99854 11451